


# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శనివారం | 27 | ఏప్రిల్ | 2024

పేజీలు: 6


## ఎన్నికల నేపథ్యంలో బైండోవర్లు

### సీఐ చరమందరాజు



హుజూర్ నగర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపద్యం లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగకుండా విఘాతం కలిగించే వారిని శు క్రవారం సీఐ చరమంద రాజు ఆద్వర్యంలో ఆర్డీవో శ్రీనివాసులు ఎదురుగా బైండోవర్ చేశారు.గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల బైండోవర్ ను ఉల్లగించిన కాంగ్రెస్ పార్టీ, టి ఆర్ యస్ పార్టీ లకు చెందిన 12 మంది నాయకులను బైండోవర్ చేశామన్నారు సంవత్సరము కాలంలో ఏదైనా కేసు వారిపైన నమోదు అయినచో వారు .2,00,000/- రూపాయలు జరిమిన ఉంటుందనీ లేనియదల జైలు జీవితం గడపాల్సి వస్తుంది అన్నారు. అదేవిధంగా నియోజక వర్గ పరిధిలోని మండలాలలో వివిధ స్టేషన్లలో బైండోవర్ ఉల్లంగించన 11 మంది 1లక్ష రూపాయలు జరిమానా చెల్లించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి నీ త్వరలో జైలుకు పంపించడం జరుగుతుందని సిఐ చరమందు రాజు తెలిపారు.



2

# అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్

**పోచంపల్లిలో కదం తొక్కిన కాంగ్రెస్**

**చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**మండుటెండని సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్ షో**

**ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా**

**భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజలు బ్రహ్మరథము**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

# రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్, మానిక్ రావు, సూర్య వంశీ




నల్లగొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా.......? ఏవైనా సమస్యలు ఉన్నాయా......? ఎన్నికల ప్రవర్తనా నియమాలని పాటిస్తున్నారా......? అని అడిగారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీఎం ద్వారా పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ విషయం ముందే తెలియజేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సి- విజిల్ ఆప్, సువిధ తదితర అంశాల గురించి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు వారికి సంబంధించిన ఎన్నికల ఖర్చుల నిర్వహణను పక్కగా నిర్వహించాలని, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు అన్ని అనుమతులను సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నామినేషన్ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, శనివారం 4 వ శనివారం కావడం, ఆదివారం సెలవు దినాలు అయినందున నామినేషన్ల ఉప సంహరణ దరఖాస్తులు స్వీకరించడం జరగదని, పోటీలో ఉన్న అభ్యర్థులు దీనిని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పోలీసు పరిశీలకులు ఆమోఘ్ జీవన్ గాంకర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

**1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొరకు ఏర్పాట్లు.**

**పోలింగ్ కేంద్రాలు ఉన్న అన్ని పాఠశాలలను పంచాయతీ సెక్రెటరీలు పర్యవేక్షించాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ యస్ వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):పోలీస్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం డబ్ల్యూ ఈ బి ఈ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక,బిఎస్ లతా తో కలిసి నిర్వహించారు.వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు,త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం,టాయిలెట్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు,వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క బాధ్యతను పంచాయతీ సెక్రటరీలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతిరోజు పోలింగ్ కేంద్రాలను శుభ్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు.1201 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఏ చిన్న తప్పైనా సెంట్రల్ ఇష్యూ అవుతుందని కావున జాగ్రత్తగా ఎన్నికల ఏర్పట్లు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ జరిగే రోజున పోలింగ్

..మిగతా 2లో



# పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

**మొదటి పేజీ తరువాయి...**

తీరును కేంద్రాలను సీఈవో కూడా పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రాలు అన్ని మౌలిక వసతులు జిల్లా శుభనందా పోలీస్ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో లోన బయట కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు ని ఎంచుకునే విధంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.ఏ అధికారికి మొబైల్ అనుమతి లేదని ఎస్పీ తెలిపారు.ఈ వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ సెక్రటరీలు పోలీసు అధికారులు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని తనిఖీ

నల్లగొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని, సోషల్ మీడియా, సువిధ, ఇంటిగ్రేటెడ్ డిస్టిక్ కంట్రోల్ రూమ్, సి విజిల్ తదితర విభాగాలను జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోగ్ జీవన్ గాంకర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్ లను పరిశీలన చేశారు. ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి-విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు. ఈకార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.




# అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీనే అని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై నిర్వహించిన కాంగ్రెస్ ర్యాలీలో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ర్యాలీలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించుటకై ఇంత పెద్ద ఎత్తున మండుటెండలో వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే



కుంభం చరిత్ర తిరగారాశరన్నారు. 2009లో నేను ఎంపీగా ఉన్నప్పుడు పిలాయిపల్లి కాల్వను భీమనపల్లి చెరువును నిర్మాణం చేశానాని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ పేదలపాటి కాంగ్రెస్ పార్టీ అని ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా నిర్మాణం చేసుకుందాం మీ అందరి సహకారంతో మీ అందరి కష్టంతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. అలాగే చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీ ర్యాలీని చూస్తే నాకు గుండె ధైర్యం పెరిగింది నాకు టికెట్ డిక్లేర్ అయిన 20 రోజుల నుండి నా గెలుపు కోసం అహర్నిలు కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాడిని ప్రతి ఒక్కరి కష్టం తెలుసని భువనగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజలు బ్రహ్మరథము పడుతున్నారని రానున్న ఎన్నికల్లో కిరణ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు మహిళ అధ్యక్షురాలు కుడికాల సృజన సింగిల్ విండో చైర్మన్ సామ మోహన్ రెడ్డి రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం**




నల్లగొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినందున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శుక్రవారం ఆమె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మే 2న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఆ రోజు నుండి మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టబధ్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని, జూన్ 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందని, 12 జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు ఉంటారని, 37 మంది ఏఆర్వోలు పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 600 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1400 పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించడం జరిగిందని ఆ వివరాలు రావలసి ఉందని ఆమె వివరించారు. మొత్తం 4,91,396 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించి ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘజీవన్ గాంకర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



### రామాపురంలో అంగరంగ వైభవంగా

# దేవతామూర్తుల ప్రతిష్ట మహోత్సవాలు

**పోటెత్తిన భక్తులు**
**వేలాది మందితో మహా అన్నదానం.**

నడిగూడెం, ఏప్రిల్ 26 ,ప్రజా జ్యోతి: మండలంలోని రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన బాల గుర్రప్ప స్వామి, గంగమ్మ ,చౌడమ్మ, శ్రీకృష్ణ ,లక్ష్మీ ,సరస్వతి , నందీశ్వరుడు, పోతురాజు ల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వేద పండితుల, పూజా కార్యక్రమాలతో ముగిసింది. , తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ అర్చకుల, శిష్య బృందం,వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితుల సమక్షంలో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. స్థిర ప్రతిష్ట మహోత్సవం తదుపరి మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసిన వారినీ పేరుపేరునా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరము తెలంగాణ సాయుధ పోరాట యోధులు కుక్కడప్పు రంగయ్య వారసులైన వెంకటేశ్వరరావు(బాబు)ను కమిటీ



సభ్యులు , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ



రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, మారిశెట్టి నరసింహారావు, రాజుల గురుస్వామి, మరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు...

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట నియోజకవర్గంలో ని చర్చి కాంపౌండ్ లో సాహితీ స్కూల్ నందు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.పాఠశాలలో సిబ్బంది విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహనలో భాగంగా ఎస్సై కుశలవ మాట్లాడుతూ ఎలాంటి శారీరక శ్రమ లేకుండా ఫ్రీ గా డబ్బులు సంపాదించే ఆలోచనలో కొంత మంది నేరగాళ్లు ఇటువంటి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఈలాంటి మోసాలకు పాల్పడే వారిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మన పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 1930 లేదా 100 కి ఫోన్ చేసి తెలియజేయాలని వారు





# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

**చిలుకూరు మండలం బేతవోలు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యనారాయణ**

చిలుకూరు : ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) మండలంలోని బేతవోలు గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఓటర్లకు ఓటర్ స్లిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువకుమార్, ఆర్ఐ మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలకు ఎంపికైన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులు

**అభినందించిన చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

భువనగిరి,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని జాగృతి,డిగ్రీ మరియు పీజీ కళాశాలలో,బుధ వారం రోజు నిర్వహించిన,జాబ్ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో వివిధ కళాశాలలకు చెందిన 150 మంది డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో జెన్ పాక్ట్ నుండి గోవర్ధన్ , క్యూస్ కార్ప్ నుండి వెంకటేశ్వర్లు, ఎన్నిక్ టెక్ సొల్యూషన్స్ నుండి నవీన్,ట్రీ కలర్స్ నుండి సాయి కృష్ణ మరియు,ట్యామిలీజ్, నుండి అజయ్ వంటి వివిధ ప్రైవేట్ కంపని లకు చెందిన రిక్రూట్ హెచ్ ప్రతినిధులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు కంపెనీలు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఇట్టి ప్లేస్ మెంట్ డ్రైవ్ లో,వివిధ కంపనిలకు 44 మంది విద్యార్థులు ఎంపిక య్యారని జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డా,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు ఎంపికైన విద్యార్థులు కనిష్టంగా 15000 నుండి గరిష్టంగా 35,000రూ.ల వరకు జీతం మరియు ఇతర అలవెన్సులు పొందుతారని తెలిపారు. విద్యార్థులు చివరి సంవత్సర పరీక్షలు,ముగిసిన వెంటనే ఉద్యోగాలలో చేరవచ్చు అని కంపెని ప్రతినిధులు తెలియ చేసారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ,ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసి,అందివచ్చిన ప్రతి అవకాశాన్ని,సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్తాయికి చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ నవీన్ మరియు ఇతర అధ్యాపకులు బి,ఎల్మరెడ్డి, పి,వెంకటేష్ బి ఉపేందర్ రెడ్డి,ఎం.సునీల్ ఎం.శ్రావణి, సి.హెచ్.శ్రీశ, ఖాలిద్ తదితరులు పాల్గొన్నారు.






## కన్నుల పండుగగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ

**వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవిష్కరణ వద్ద పూజలు చేస్తున్న భక్తులు**

చిలుకూరు : ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) : చిలుకూరు గ్రామ పరిధిలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి పక్కన మండల పరిధిలోని కవిత జూనియర్ కళాశాల దగ్గరలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవమును శుక్రవారం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్య చారి ఆధ్వర్యంలో ఉదయం నుండి మంగళతోరణం, విఘ్నేశ్వరపూజా, నవగ్రహ తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ స్థల దాత పమ్మి బ్రహ్మయ్య చారి ఈశ్వరమ్మ దంపతులు, విగ్రహ దాతలు పమ్మి పిచ్చయ్య చారి గురువమ్మ దంపతులు, వారి కుమారులు పమ్మి ఉపేంద్ర చారి, నాగ బ్రహ్మచారి, సభ్యులు వేణు, పవన్, కల్లూరి పరిపూర్ణ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



హాలియా, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) : ఈనెల 27, 28 తేదీలలో సూర్యాపేట జిల్లా శ్రీ డిగ్రీ కళాశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హాలియా పట్టణంలోని ఆకాంక్ష విద్యార్థి నిఖిల్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ తెలిపారు.ఈనెల 21 న నల్లగొండ జిల్లాలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన అఖిల్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన నిఖిల్ కుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ మెడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు లు అభినందించారు.చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట కళ్ళకు గంతలతో ఆర్టిఏ కార్యకర్తల నిరసన

మిర్యాలగూడ, ఏప్రిల్ 26, ( ప్రజా జ్యోతి ): సరైన సమాచారం ఇవ్వకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ శుక్రవారం ఆర్టిఏ కార్యకర్తలు మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సహాయ, రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సరికొండ రిషికేశ్వర రాజు మాట్లాడుతూ మిర్యాలగూడలో జూన్ 2, 2018 లో జీవో నెంబర్జి /180/ఎం ఎం /1/17-18 ద్వారా అప్పట్లో నిర్మించిన ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ లోని షాపుల కోసం నిర్వహించిన వేలంపాటలో ఒక్కొక్కరు 25 వేల రూపాయలు డిపాజిట్ గా కట్టి వేలంపాటల్లో పాల్గొని షాపులు దక్కించుకున్నారని తెలిపారు. మిగిలిన అమౌంట్ సుమారు కోటిన్నర రూపాయలు చెల్లించేందుకు ఆరు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని, వారికి షాపులు కేటాయించడం లేదని అలాట్మెంట్ పేపర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు మున్సిపాలిటీకి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని ఇదే విషయంపై కొందరు ఆర్టిఐ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేయగా 30 రోజుల తర్వాత కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు పరిశీలించుకోవచ్చుఅంటూ, కావలసిన పేపర్లు ధ్రువీకరించుకొని తీసుకు వెళ్ళవచ్చు అంటూ లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. దస్త్రాలు పరిశీలించేందుకు కార్యాలయం కు వెళ్లిన ఆర్టిఐ కార్యకర్తలను మీకు సమాచారం ఇవ్వకూడదంటూ పౌర సమాచార అధికారి, మున్సిపల్ కమిషనర్లు పేర్కొన్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని దరఖాస్తుదారులు ఆర్టిఐ చట్టంలోని మొదటి అప్పీల్ ఫాం 19(ఎ ) దరఖాస్తు నింపి కమిషనర్ కు అందజేయగా, దరఖాస్తులు నిర్లక్ష్యంగా టేబుల్ పై విసిరివేసి బయటకు వెళ్లిపోయాడని ఆరోపించారు. అధికారులకు వైఖరిని నిరసిస్తూ వివిధ అంశాలపై ఒకేసారి 100 ఆర్టిఏ దరఖాస్తులు ఇచ్చేందుకు కార్యక్రమం చేపట్టామని దానిలో భాగంగా 42 దరఖాస్తులు ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం కళ్లకు గంతలు కట్టుకొని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పందిరి అజయ్, అంబటి వీర హనుమాన్, రాజశేఖర్, నారాయణస్వామి, వెంకట్ రెడ్డి, మహేష్, వెంకటేష్, శశి, ప్రీతంతదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం




భువనగిరి,ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో భువనగిరి,మైనారిటీ బాలుర గురుకుల,విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గంద్ర తెలిపారు.రెండవ సంవత్సరం ఎంపీసి నుండి 954,946,900 మార్కులు సాధించి 90%శాతం బై పీసీ లో 912,903 మార్కులు లతో 100%విద్యార్థులు, ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణులైనారని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీ సి లో470 మార్కులకు 458,457,453,438 మార్కులతో బైపీసీ,లో440 మార్కులకు 431,427 402 మార్కులు సాధించి 90% పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం చేయటం వలననే మారుమూల గ్రామా లనుండి,వచ్చిన అతి సాధారణ విద్యార్థులచే ఇంగ్లీష్ మాధ్యమం లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించగలిగామని విద్య తో,పాటు చక్కని ఆహారం,ఆహ్లాదకరమైన వాతా వరణంలో క్రీడలు మనోవి కాసానికి,సంబంధించిన కార్యక్రమాలు,ఇంటర్మీడియెట్ తో పాటు ఎంసెట్, జెఈఈ, పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సదుపాయాన్ని మైనారిటీ,మైనారిటీ యేతర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులను,తల్లిదండ్రులు, అధ్యాపకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరానికి అడ్మీషన్లు జరుగుతున్నాయని అందుకోసం 733117 0858, 9963226681 ఫోన్ నంబర్లను ద్వారా సంప్రదించాలని కోరారు

# వేసవి సెలవల్లో పాఠశాల మరమ్మత్తులు పూర్తి చేయాలి

డిఇఓ బిక్షపతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 26, ( ప్రజా జ్యోతి ): నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలో వేసవి సెలవులు ముగిసే లోపు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు వేసవి పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి ఆదేశించారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఆధునికీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టైల్స్, బేసిన్స్ నాణ్యమైన కంపెనీ ద్వారా మాత్రమే కనుగోలు చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి విద్యుద్దీకరణ, తాగునీటి సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునికీకరణ, అవసరాన్ని బట్టి నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయంతో తరచుగా పాఠశాలలు సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో పనులు వేగవంతంగా చేయిస్తున్న పంచాయతీరాజ్ ఎఇ ఆదినారాయణను అభినందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.






# మాదకద్రవ్యాలపై స్టేడియంలో అవగాహన

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు

చిలుకూరు : ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి): హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఐపిఎల్ మ్యాచ్ లో తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన చైతన్య కార్యక్రమంలో తాను పాల్గొని స్టేడియంలోని క్రీడాభిమానులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించినట్లుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు, డ్రగ్స్ వాడకం వలన చాలా అనారోగ్య సమస్యలు ఉన్నాయని తెలిపారు. తనకు స్టేడియంలో మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించేందుకు అవకాశం రావడం చాలా సంతోషం అని అన్నారు.



# ఘనంగా శాల్మలి కంద గోదాదేవి నవ కలశ స్నాప అభిషేకం గోపూజ కార్యక్రమం



హుజూర్ నగర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 6 గంటలకు బాల భోగం, తీర్థ ప్రసాద గోష్టి అనంతరం యాగశాలలో హెూమ కార్యక్రమం, మహా పూర్ణాహుతి 10 గంటలకు శ్రీ శాల్మలి కంద గోదాదేవి సన్నిధిలో నవ కలశ స్నాపనము, అభిషేకం, అర్చన వసంతోత్సవము, గోపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం మంగళాశాసనము, తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. తిరిగి సాయంత్రం శ్రీ పుష్పయాగం, దేవతో ద్వాసన, ద్వాదశసేవలు, సప్త వర్ణములు, (తిరమంగయాల్వార్ ఉత్సవము) ధ్వజపట ఉద్వాసన, ఆరగింపు మంగళాశాసనము తీర్థ ప్రసాద గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు ముడుంబై పవన్ కుమారా చార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు, ముడుంబై లక్ష్మీ నరసింహ చార్యులు, ముడుంబై మదుసూధనా చార్యులు, లక్ష్మీ నాదాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, యరగాని గురువయ్య, బత్తిని వీరబాబు, ప్రార్థన బోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరీగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

దాచేపల్లి మనోహర్ గుప్తా



చౌటుప్పల్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని దేవలమ్మ నాగారం శ్రీ సీత రా మ చ ం ద్ర స్వా మి దేవాలయం చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో దాచేపల్లి మనోహర్ గుప్త మాట్లాడుతూ దేశంలో సంక్షేమపాలన కొనసాగాలన్నా, ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సారథ్యంలో భువనగిరి గడ్డ మీది కాంగ్రెస్ జెండా ఎగరావేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన కొనసాగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి చామల కిరణ్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్‌ని సందర్శించిన జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ



నాంపల్లి,ఏప్రిల్,26(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ శారద సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. గన్ని బ్యాగుల కొరత ఏమైనా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన గన్ని బ్యాగులు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం నిల్వ ఎంత ఉందని తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి సౌకర్యం కల్పించడంలో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద వెంటనే లారీలను అన్లోడ్ చేసే విధంగా అధికారులతో సమన్వయం కలిగి ఉండాలని, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసే విషయంలో లారీల కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏపిఎం వినోద్ కుమార్, సీసీలు సత్యనారాయణ, శ్రీశైలం, సత్తయ్య,శ్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు గాలెంక ఇందిరా, కమిటీ మెంబర్లు ఫరానా, భవాని, యాదమ్మ రైతులు తదితరులున్నారు.

# రెండేళ్లు గా అద్దె బకాయిలు చెల్లించడం లేదంటూ ..
# ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన ఇంటి యజమాని

**ఇబ్బందులు పడ్డ రోగులు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 26, ( ప్రజా జ్యోతి ): దాదాపు రెండేళ్లు గా అద్దె బకాయిలు చెల్లించలేదని మిర్యాలగూడ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి భవన యజమాని తాళం వేశారు. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో కార్మికులకు, వైద్య సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 2017లో అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాల పాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్లో పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్ లో పడ్డాయి. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్నత అధికారులు పలుమార్లు అద్దె బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసిన నిధులు లేక నిలిచిపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అద్దె బిల్లులు వస్తాయని ఆశించిన భవనాల యజమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది.




అద్దెలు రాకపోవడంతో భవనాల యాజమాన్యాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయిన అద్దె బకాయిలు రాకపోవడంతో మిర్యాలగూడలోని భవన యజమాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీ కి శుక్రవారం తాళం వేశారు. 19 నెలల బకాయిలు సుమారు 8.23 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయి. ఆసుపత్రికి తాళం వేయడంతో ఓపిలు నిలిచి,వైద్య సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. వైద్య సేవలు పొందేందుకు, మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులు సేవలు లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. శని, ఆదివారాలు ఆసుపత్రికి సెలవు ఉండడంతో దీర్ఘకాలిక వ్యాధులకు



మందులు వాడే రోగులు మందులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..**
**ఆస్పత్రి డాక్టర్ అరుణాచలం:-**

భవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం అని ఆస్పత్రి డాక్టర్ అరుణాచలం తెలిపారు.ఈ భవనానికి నెలకు 45,765 రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దె బకాయి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల పరిస్థితి ఇంతే ఉందన్నారు. ఈ విషయం పై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్ కు సమాచారం ఇచ్చామన్నారు. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్లో ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

# లోకాయుక్త ఆదేశాలతో వెంకటాద్రిపాలెం చెరువులో సర్వే

**బయటపడ్డ 16 ఎకరాల ఆక్రమణ**



మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు శిఖం భూమి 16 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు శుక్రవారం నిర్వహించిన సర్వేలో తెలిందని స్థానిక ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన డి. శ్రీనివాస్ అనే వ్యక్తి చెరువు ఆక్రమణకు గురవుతుందని లోకాయుక్తకు ఫిర్యాదు చేయడం జరిగిందని లోకాయుక్త ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ కోరడంతో ఆర్ఐ సాగర్ రామకృష్ణ, సర్వేయర్ ఎండి. ఖదీర్ సర్వే నిర్వహించి చెరువు శిఖం 25.07 ఎకరాలుండగా అందులో 16 ఎకరాలు ఆక్రమణకు గురైందని అందులో 12.32 ఎకరాలు సాగులో ఉందని సర్వే తెల్పిందని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్టీఎల్) ఏర్పాటు చేశారు. అలుగుకు మరమ్మతులు చేయడం వల్ల ఎఫ్టీఎల్ సాధ్యమైందని వారన్నారు. సర్వేలో ఆక్రమణ గుర్తించి భూమి చుట్టు కంచె తవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించామన్నారు. సర్వేలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, ఎఇలున్నారు.

# రైతుల కోసమే సొసైటీ కష్టపడుతుంది


సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి) : సింగిల్ విండో సొసైటీ పాలకవర్గం, సిబ్బంది రైతుల కోసమే కష్టపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కి చెందిన 8 మంది రైతులు శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు. ఇటీవల చైర్మన్ జక్కిడి జంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరారు. ప్రజా జ్యోతి పత్రికలో శుక్రవారం వచ్చిన "కొనుగోలు కేంద్రాలలో రైతుల దగా" వార్త పై సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి కొనుగోలు కేంద్రాలలో పర్యటించారు. రైతులు, హమాలీలతో మాట్లాడారు. కొందరు రైతులు ఈ సందర్భంగా తమకు ఎక్కువ తూకం వేసినా అది మిల్లర్ల దగ్గర తరుగు కోసమే జరుగుతుందని, రైతుల కోసం సొసైటీ సభ్యులు పనిచేస్తున్నా రని ఆ ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రారంభం

**ఆర్డీఓ శ్రీనివాస్ రావు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 26,( ప్రజా జ్యోతి ):మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రారంభమయిందని మిర్యాలగూడ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 2,36,304 మంది పురుష, మహిళా ఓటర్లకు ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్ఓలు)కు పంపిణీ బాధ్యత ఇచ్చామని వారు ఇంటింటికి తిరిగి ఇస్తారని తెలిపారు. స్లిప్పులను ఓటర్లు మే 13వరకు భద్ర పర్చుకుని అందరు పోలింగ్ లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో వడదెబ్బకు గురి కాకుండ ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మి ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ):: తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వంకరి ప్రసాద్, కుందారపు వెంకటేష్, బెజ్జనబోయిన ఆంజనేయులు, జిన్నా జహంగీర్, వంగరి చందు, బిచ్చల ఉదయ్ కుమార్ లు ఉన్నారు। ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ లు ధనావత్ మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ మారగోని శ్రీరామ్ మూర్తి ,గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి వెంకటేష్, కొండాపురం నరసింహ, నీలం సునీల్,, జిన్న రాములు ,కుందారపు నవీన్, యూత్ అధ్యక్షుడు పల్లెపాటి మహేందర్ ,బూరుగు మాతయ్య, లక్ష్మణ్, జిన్నరాజు, గుండ్ల ప్రశాంత్, అఖిల్ కుమార్, ఆంజనేయులు, కుశంగల కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బాల భవన్ సమ్మర్ క్యాంప్

**డి.ఈ.ఓ అశోక్.**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): బాల భవన్ సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని డి.ఈ.ఓ అశోక్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,ఏ డీ శైలజ,సెక్టోరియల్ అధికారులు తదితరుల గారి చేతుల మీదుగా సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరించారు.విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేయకుండా లలిత కళలు, సంప్రదాయ కళల శిక్షణ పొందాలని అన్నారు.ఈ క్యాంప్ జూన్ 6 వరకు 40 రోజులు నిర్వహిస్తామని అన్నారు,పిల్లలు ఎండలో బయట తిరిగి ఎండదెబ్బ బారిన పడకుండా వుండాలని,చెరువు కాలువల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోవద్దని,సైకిళ్ళు బైక్ లు రోడ్లపై నడిపేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మానసిక ఆరోగ్యానికి లలిత కళలు మంచి వ్యాపకం అన్నారు.మొబైల్ ఫోన్ టీవీ కి అలవాటు పడకుండా ఇలాంటి ప్రయోజనాలు చేకూరే పలురకాల సమ్మర్ క్యాంప్ లలో చేరి నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల్ భవన్ పర్యవేక్షకులు బండి రాధాకృష్ణ రెడ్డి,సిబ్బంది వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇంద్రియాల యువకుడు మృతి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ శివారులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామనికి చెందిన పోవనం మంగమ్మ శ్రీను దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కూతుర్ల ఇద్దరికీ గతంలోనే వివాహం జరిగినవి. వాళ్ళ అమ్మ గత 15 సంవత్సరాల క్రితమే మరణించారు. ఇతని నాన్న సరిగ్గా పట్టించుకోకపోవడంతో నానమ్మ దగ్గరే ఉంటున్నాడు. చదువు మధ్యలోనే ఆపేసి తన మేనమామ అయిన రాసునూరు యాదగిరి సహాయంతో చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం రిలయన్స్ పెట్రోల్ బంక్ కేఫ్ లో పనిచేస్తూ ఉన్నారు. రోజులాగే విధులకు ఉదయం బైక్ పై వస్తున్న క్రమంలో మల్కాపురం శివారులో తన వెనుక వైపు నుండి లారీ భారీగా ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు అవడంతో వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి 108లో తరలించారు. కానీ తరలించిన మరుక్షణమే అక్కడ మృతి చెందారన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం



సంస్థాన్ నారాయణ పురం, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి) : బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని బిజెపి మాజీ మండల కార్యదర్శి గుండు రాజు గౌడ్ అన్నారు. బూర నర్సయ్య గౌడ్ వృత్తిరీత్యా వైద్యుడు అయిన ప్రతి నియోజకవర్గంలో పరిచయాలు ఉన్నాయన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యునిగా తెలంగాణ ఉద్యమ నాయకునిగా బూర నర్సయ్య గౌడ్ ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు.

## రోడ్డును కబ్జా చేసిన వారిపై ఫిర్యాదు

నార్కట్ పల్లి ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ఆర్టీసీ కాలనీలోని బజారు రోడ్లు కబ్జా చేసి నిర్మాణం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇట్టి కాలనీలో కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు.



## మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

మునగాల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధ సంఘం అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను,44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా కుధిస్తూ బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం చేస్తున్న వారి హక్కులను కాలరాస్తున్న, బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దించి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ పాషా మేస్త్రి, మండల కార్యదర్శి ఎం నాగేంద్రబాబు, షేక్ సైదా, సెంట్రింగ్ యూనియన్ మండల నాయకులు కోళ్ల ఆంజనేయులు, సురభి రమేష్, అల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో ఇద్దరు ఆత్మహత్య

రాజాపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త రాజాపేట మండల కేంద్రంలోని జంగాల కాలనీలో గురువారం ఇద్దరు వ్యక్తులు ఉరేసుకున్న సంఘటన నెలకొంది. చింతల కొండమ్మ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజపేట మండల కేంద్రంలోని జంగాల కాలనీ కి చెందిన చింతల పులేందర్ (40), బచ్చన్నపేట కు చెందిన వస్తుం ముత్యాలు భార్య కనకలక్ష్మి(35) లు చింతల పులేందర్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పు ఇనుప రాడ్ కు ఒకే చీరతో ఉరేసుకొని బలవన్మరణం మరణం పొందినట్లు చెప్పారు. ఈ జంట ఆత్మహత్యలకు అక్రమ సంబంధమే కారణమని తెలిపారు. ఈ సంఘటన చూసిన పులేందర్ భార్య కొండమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మృతి చెందిన ఇద్దరినీ పోస్ట్ మార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



